# శుభ ముహూర్తము ★

## మంధా సూర్యనారాయణ

శ్రీనివాసమూర్తి గుణితం వేస్తూన్న కాగితము ముడిచి ఒడిలోని పంచాంగం తీసి బల్లమీద ఉంచి, కుర్చీ లోంచిలేవ బోతున్నాడు స్నేహితుడు రాజేశ్వరరావు వచ్చేడు

"ఏమోయి శ్రీనివాసం నివు మెద్రాసు వెళ్ళేందుకి మంచి ముహూర్తం కుదరలేదా ? ఎన్నాళ్ళని యిలాగు టైము వేష్టు చేస్తావు ?"

"ఇదిగో అందుకోసమనే సుముహూర్తం పెట్టుకున్నాను ఏరోజు నాకు సంపత్తారో ఆరోజు నాకు Enrolment Day అవాలి, వర్జం లేకుండా రైలు ఎక్కాలి, వర్జం లేకుండా రైలు దిగాలి"

"పోనిస్తూ శ్రీనివాసమూర్తి! నీ ఛాందసం, నీ వంటి చదువుకున్న వాడికికూడా యిలాటి మూఢ నమ్మకాలు ఉండడం చూస్తే నాకు చాలా విచారం వేస్తూంది నామాట విని రేపు బయలుదేరి వెళ్లి పో"

"చాలు చాలు ఊరుకో, 'షష్ఠీ గమనమర్జియేత్'" అన్నాడు ఇవన్నీ మూఢుడికి మూఢ నమ్మకాలే ఇవన్నీ Scientific Truths Astronomy చదువుకున్న వాడికిగాని తెలియదు

"నీతో వాదించడం చెవిటివానిముందు శంఖంఊదడం నేను ఏముహూర్తం చూడను. ఏవర్జం చూడను నేను తలపెట్టిన పని ఏదీకూడా విఘ్నం కాలేదు విఘ్నం అయినా ఖాతరు చేయను అయితే క్రిందటి నెలలో తిధి వార నక్షత్రాలు, తారాబలం కూడా చూసుకొని బయలుదేరేవే? ఏం? తిరిగి వెళ్ళి పో వచ్చేవు?"

"ఆరోజున అబ్బే! ఏమయిందనుకొన్నావు మెయిలు వచ్చే సమయానికి వర్జం లేదు సరే కదా అని బయలుదేరేను కాని అమ్మ కడపుమాడ నామీద పగ తీర్చుకొనేటట్టు, ఒక గంట లేటు గావచ్చింది వెధవ మెయిలు ఎక్కుదునా మాందునా అని నసుగుతూ, పాకెట్టు పంచాంగం మళ్ళా చూసుకొన్నాను సమంగా వర్జ సమయం కాళ్ళు గజగజ లాడేయి గుండె దడపట్టుకుంది గిర్రునతిరిగి ఇంటికి వెళ్ళిపోవచ్చేను. కాని అంత మంచి ముహూర్తం మరి కుదరదబ్బీ! నేపెట్టుకున్న 'టై'ముకే పట్టా పుచ్చుకున్నానంటే ఈసరికిపురుగులలాగ దొల్లవ రూపాయలు! ఇంతకూ నా జాతకంలో అంత యోగం లేదేమో? శివా! మనిజీవితంలో అడుగు పెట్టుతూ మంచి రోజు చూసుకోవద్దూ"

"నేనేం మంచిరోజు చూసుకొని ప్రవేసించినాను ఉద్యోగంలో ఇప్పుడు నాకు వచ్చిన లోపం ఎమిటి జాతకాలు చూసుకొని 'లాటరీ'లు వేసిన వాళ్ళకి అందరికి క్షౌరం అయింది"

"సిద్ధాంతు లుంచిన సుముహూర్తానికే వివాహాలు జరుగుతున్నాయి అయితే ఎంతమంది వితంతువు లవుతున్నారుకారు అలాగ, పెళ్ళికి ముహూర్తం నిర్ణయించడంమానేస్తావా యేమిటీ? శాస్త్రోక్తంగా నడచుకోవడమే మనవిధి తరువాత ఎవరికర్మం వారిది"

"ఆ అలాగతోవలోకిరా కర్మ Theory ఒప్పుకున్నావన్న మాట ఇది నువ్వు చేసుకొన్న కర్మ అనుభవించు" అంటూ రాజేశ్వరరావు చటాలున లేచి వెళ్ళిపోయాడు

శ్రీనివాసమూర్తి B L పరీక్షలో ఉత్తీర్ణుడయిన విజ్ఞాని అయినా ఛాందసపు కుటుంబములో పుట్టిపెరిగేడు పెద్దపులి ఎదురై వెనుతీయడుకాని వితంతువు ఎదురయితెహడిలిపోయి వెక్కి మరలుతాడు కాళ్ళలో త్రాము

పాము ప్రాకుతూన్నా చలించని మనిషి పిల్లి అడ్డుగా వచ్చిందంటే ఆరోజల్లా ఏ పనిచేసిందికైనా పిరికిపందే నాయవాది పట్టం పుచ్చుకుందికి శుభముహూర్తం కోసం భాగీరధ ప్రయత్నాలు చేస్తున్నాడు, ఎలాగయితేనేం ఒకటి నియమించుకున్నాడు చెన్న పట్నంలో పడ్డాడు బ్రతుకు జీవుడా అనుకున్నాడు

అది మదరాసు హైకోర్టు అమ్మవారు పండుగలలోకూడా అంతమంది ఒకచోట గుమిగూడి ఉండరు దేవాలయంలో గబ్బిలాలలాగ తెగ తిరుగుతున్నారు న్యాయవాదులు శ్రీనివాసమూర్తి చెమటలు గ్రక్కుకుంటూవచ్చి తనను న్యాయమూర్తులకు పరిచయము కలిగించుటకు నియమించుకొన్న న్యాయవాది మిత్రునికోసం తొందర తొందరగా వెతుక్కుంటున్నాడు ఎవరో వెనుకనుంచి చేయి పట్టుకొని ఆపేరు వెనుక తిరిగి చూసేడు తావెదకుకుంటూన్న మిత్రుడు రాఘవరావు

"ఏమిటండీ శ్రీనివాసమూర్తిగారు ఇంత ముఖ్యమయిన పనికే కాలాతీతం చేసుకున్నట్టయితే ఇంక Practice ఎలాగ చేస్తావయ్యా సమంగా పదిన్నరకి హైకోర్టులో ఉండవయ్యా అని చెప్పేనా 12 గంటలకి దిగబడ్డారు చల్లగాను"

"నేననుకోని పరిస్థితులు అడ్డగింముతుంటే నాకేం దారి? దుర్ముహూర్తం పోగానే బయలుదేరేను వీధిలోకివచ్చే సరికి "తుస్సు"న ఎవడో వెధవ తుమ్మేడు మరోటి మరోటినా Enrolment కి వస్తూ పిడుగులాంటి తుమ్ము చెవిని పడ్డాక ఎలా వచ్చేది కాళ్ళు కడుక్కొని ఒక నిముషం పోయాక బయలు దేరాను వెధవ బస్సు దక్షిణ ముఖంగా బయలు దేరుతుంటే నాకు ఎక్కిందికి మనస్కరించింది కాదు ట్రాము రోడ్డుదాకా ఉత్తర ముఖంగా తిరిగి నడచి ట్రాములో వచ్చేను ఈ వేళయింది"

ఇలాటి పిచ్చి పెట్టుకున్నాడంటే మనిషి గుడ్డిగవ్వకేనా పనికి రాడు. నాతో అన్నారు గాని మరెవ్వరి దగ్గర అనకండి నవ్వుతారు మీరు Abser అయినందుకు కారణం ఏమని Cheif Justice అడి ఆయన ముక్కోపి ఈమారుకూడా యిలాగ చేసేరంటే ఏం చేస్తాడో చెప్పలేం తమ సిద్ధాంతాలు కట్టిపెట్టి వచ్చేవారం అయినా టైముకి రండి అనవసరంగానా టైము వేస్టు చేసిన వారయినారు అని తిరిగి వెళ్ళి పోయినాడు

శ్రీనివాసమూర్తి హృదయ ముడిగిపోయింది ఈ విఘ్నం అతని ముణుకులమీద కొట్టినట్టయింది. లౌకిక ప్రపంచకానికి, ఛాందసానికి, కాంబినేషన్ కుదరదనుకున్నాడు

"వచ్చే వారం Enrol కాకపోతే మరింక పరువు నిలబడదు ఇప్పటికే లోకంలో కంట కపడిపోయినాను మరింక పంచాంగం చూడను చూస్తె ఆరోజు మంచిదే అగునో చెడ్డదే అగునో ఇంక దాన్ని గురించి తల పెట్టక పోవడమే ఉత్తమమయిన ఎని కళ్ళు మూసుకొని Enrol అయిపోతాను తరువాత నా కర్మం" అని అనుకుంటూ యింటికి మరలి వచ్చేడు

"అమ్మనాయన! ప్రజల్లొ పడ్డాము ఎలాగో అయిందనిపించాను కార్యం జరిగిపోయింది కదా ఇంక యిది మంచి రోజయితే నేమిటి చెడ్డరోజయితే నేమిటి హైకోర్టుకి వెళ్ళుతూన్నప్పుడు అపశకునాలేమీ కళ్ళ పడలేదు సంతకం పెడుతూన్నప్పుడు ఎవడూ తుమ్మడు కదా అని ప్రాణాలు పిడికిట్లో పెట్టుకున్నాను ఇవేమీ లేకుండా Enrolment శాంతంగా జరిగి పోయింది కదా అదే పదివేలు

అయినా తిధి ఒకమారు చేసేనా?"

పంచాంగం తీసి చూసుకున్నాడు ఆరోజు అమావాస్య. "కొంప మునిగిపోయింది ఎగిరెగిరి ఎంగిలాకుమీదకాలు వేశాను పోనీ, అమావాస్యఅయినా తారాబలం బాగుంటే అమావాస్య ఏంచేస్తుంది? క్షేమతారయినా చాలును"

తారాబలం లెక్క కట్టుకొని చూచుకున్నాడు పాపం-విపత్తార చైతన్యం తప్పి, శ్రీ ని వా స మూర్తి కుర్చీలో కూలబడి పోయాడు